## యువత సన్మార్గంలో పయనించాలి

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్

కవాడిగూడ, మే 31 : వ్యసనాలకు దూరంగా ఉంటూ.. యువత సన్మార్గంలో పయనించాలని ప్రొగ్రెసీవ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్, లయన్ జి. కృష్ణవేణి అన్నారు. పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని గోషాల వద్ద గల మోతీలాల్ నెహ్రూనగర్‌లో అంగన్‌వాడీ పిల్లలకు అవగాహన కల్పించారు. డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఫౌండర్ సెక్రెటరీ కే సాయిబాబా రెండు క్రికెట్, షటిల్, బాల్ బ్యాడ్మింటన్ కిట్లు, పుస్తకాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కవిత, విద్యార్థులు, ఆయా విజయ పాల్గొన్నారు.

## వరదనీరు సాఫీగా వెళ్లేందుకు..

హుస్సేన్‌సాగర్ సర్‌ప్లస్ నాలాలో వరదనీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నట్లు జీహెచ్‌ఎంసీ అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ తెలిపారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోకి వచ్చే హుస్సేన్‌సాగర్ సర్‌ప్లస్ నాలా ప్రాంతాలైన గోల్నాక కమేళా బ్రిడ్జి పరిసర ప్రాంతాల్లో డీఈ రఘు, ఏఎంఓహెచ్ డా.హేమలత, ఏఈ విఘ్నేశ్వరితో కలిసి వ్యర్థాలను తొలగించే పనులు పరిశీలించారు. – అంబర్‌పేట

## అన్నదానం ..

సూపర్‌స్టార్ కృష్ణ, మహేశ్‌బాబు సేన ఆధ్వర్వంలో శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సుదర్శన్ 35 ఎంఎం థియేటర్‌లో కృష్ణ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా అధ్యక్షుడు దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అభిమానులు పి.మల్లేశ్, రాజిరెడ్డి, వెంకటేశ్ యాదవ్, రాజు, శ్రీధర్, రామకృష్ణ గౌడ్, ఎన్ఎస్‌కే రాజు, సాయికుమార్, యశ్వంత్ , చందురెడ్డి పాల్గొన్నారు. – చిక్కడపల్లి

# గుడిమల్కాపూర్.. ఉపఎన్నిక ఎప్పుడో

- కార్పొరేటర్ కరుణాకర్ మరణంతో ఏర్పడిన ఖాళీ
- త్వరగా జరిపించాలని కోరుతున్న ప్రజలు

అబిడ్స్, మే 31 : కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని గుడిమల్కాపూర్ కార్పొరేటర్‌గా ఎన్నికైన దేవర కరుణాకర్ మృతి చెందడంతో ఖాళీ ఏర్పడిన డివిజన్‌కు ఉప ఎన్నికలు జరపరా.. అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సాధారణంగా అసెంబ్లీ సీటు ఖాళీ ఐతే ఎన్నికల కమిషన్ ఆరు నెలల లోపు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది. ఐతే గుడిమల్కాపూర్‌లో ఉపఎన్నిక నిర్వహించాల్సి ఉండగా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు ఈ విషయమై చర్యలు తీసుకోకపోవడంతో ఉపఎన్నిక ఉంటుందా.. లేదా అనే సందేహం నెలకొంటోంది. 2020 జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో గుడిమల్కాపూర్ నుంచి కరుణాకర్ విజయం సాధించారు. కార్పొరేటర్ కరుణాకర్ గత తేడాది జనవరిలో హఠాన్మరణం పొందారు. ఆయన తనయుడు దేవర వంశీ, సోదరుడు దేవర శ్రీనివాస్ ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ వస్తున్నారు. దాదాపు ఏడాదిన్నర కాలంగా కార్పొరేటర్ లేకుండా ఉన్న గుడిమల్కాపూర్ డివిజన్‌కు ఉపఎన్నికలు నిర్వహించే విషయంలో ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ పాలకవర్గం పదవీకాలం 19 నెలలు ఉండగా అధికారులు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**ఇంకా ఎందుకీ జాప్యం..**

గుడిమల్కాపూర్ కార్పొరేటర్‌గా ఎన్నికైన దేవర కరుణాకర్ గతేడాది జనవరి 13న అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన మృతి చెందడంతో డివిజన్‌లో ఉప ఎన్నిక నిర్వహించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అధికారులు ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోక పోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేటర్ ఉంటే సమస్యలను విన్నవించుకునేందుకు అవకాశం ఉంటుందని, కార్పొరేటర్ సమస్యలను పరిష్కరించేందుకు పాటు పడ్తారని అంటున్నారు.

**వెంటనే ఎన్నికలు నిర్వహించాలి ..**

గుడిమల్కాపూర్ డివిజన్‌కు ఉప ఎన్నికలను వెంటనే నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. డివిజన్‌లో ప్రజల సమస్యలు పరిష్కారమయ్యేందుకు గాను జీహెచ్‌ఎంసీ కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుని డివిజన్ ఉప ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఉప ఎన్నికలు నిర్వహిస్తే నూతన కార్పొరేటర్ అందుబాటులోకి వస్తారని, దీంతో బస్తీల్లోని సమస్యను చెప్పుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

### మెహిదీపట్నం, శాస్త్రీ పురంపై అధికారుల నిర్ణయమేంటి..?

జీహెచ్‌ఎంసీకి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు ఎమ్మెల్యేలుగా విజయం సాధించడంతో మెహిదీపట్నం, శాస్త్రీ పురం రెండు డివిజన్లు ఖాళీ అయ్యాయి. నాంపల్లి నియోజకవర్గం పరిధిలోని మెహిదీపట్నం కార్పొరేటర్‌గా ఉన్న మాజిద్ హుస్సేన్ అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ తరపున నాంపల్లి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శాస్త్రీపురం డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఉన్న మహ్మద్ మొబిన్ కూడా మజ్లిస్ తరపున బహదూర్‌పుర నుంచి పోటీ చేసి విజయం సాధించారు. దీంతో ఆ రెండు డివిజన్లకు కూడా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అధికారులు ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే..

## ఆలయం వార్షికోత్సవం..

నానల్‌నగర్ డివిజన్ ఇందిరానగర్ ఫ్లోర్ మిల్ వద్ద తిరుపల్లి గడ్డలో కొలువైన కోవెల రంగనాయక స్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనృసింహస్వామి సమేత గోదా రంగనాథస్వామి వార్ల ఆలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాస రాజు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జనార్దన్, సభ్యులు శ్రీనివాస్, శ్రీకాంత్, నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ సి.ఉదయ్‌కుమార్, నాయకులు పరమానందం, ఇంద్రసేనారెడ్డి, ఆరెళ్ల జగదీశ్ యాదవ్, కోయల్‌కార్ గోవింద్‌రాజ్, చంటి బాబు, కృష్ణదాస్, జెన్న సుధాకర్, మాతంగి రమేశ్ పాల్గొన్నారు. – మెహిదీపట్నం

## వేసవి శిబిరాలు ఆహ్లాదాన్ని నింపుతాయి

వేసవి శిబిరాలు పిల్లల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని నింపుతాయని మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీ రెడ్డి అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్ కమ్యూనిటీహాల్‌లో సయోధ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి 'చిల్డ్రన్ కార్నివాల్–2024' వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పద్మావతిడీపీరెడ్డి శిబిరంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు స్రవంతి, శైలజ, లత, శేఖర్, అమ్మాజీ పాల్గొన్నారు. – అంబర్‌పేట

## పేదల హితమే లక్ష్యంగా ఎన్టీఆర్ కృషి..

ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులర్పించిన జనార్దనమూర్తి

ముషీరాబాద్, మే 31: చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా శుక్రవారం మాజీ సీఎం, పద్మశ్రీ నందమూరి తారక రామారావు జయంతి సభ జరిగింది.

ఈ కార్యక్రమానికి గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళా జనార్దనమూర్తి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ తెలుగు జాతికి గుర్తింపు తీసుకువచ్చి, పేదల హితమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో సాయిబాబా, బాలరాజ్‌గౌడ్, మాణిక్, శ్రీకంఠం అరుణ పాల్గొన్నారు.

## ఇప్పకాయల విష్ణుమూర్తి పదవీ విరమణ..

డాక్టర్ ఇప్పకాయల విష్ణుమూర్తిని అభినందిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్

సుల్తాన్‌బజార్, మే 31 : నిజాయితీగా పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు ఉంటుందని ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ అన్నారు. శుక్రవారం దవాఖానలో నేత్ర వైద్యాధికారి ఇప్పకాయల విష్ణుమూర్తి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా 37 ఏండ్లు సేవలందించిన డాక్టర్ విష్ణుమూర్తి, తన భార్య నాగలక్ష్మిలను సన్మానించారు. దవాఖాన అడ్మిన్ సీఎస్ ఆర్ఎంవో–1 డాక్టర్ శేషాద్రి, డిప్యూటీ సీఎస్ ఆర్ఎంవోలు డాక్టర్ సాయిశోభ, డాక్టర్ బండారి శ్రీనివాసులు, టీఎన్జీవో వైద్య శాఖ నాయకులు కిరణ్‌రెడ్డి, హరినాథ్ గౌడ్, సత్య నారాయణ, శ్యాంసుందర్, రాజేందర్, నర్సింహారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, నర్సింహ, కృష్ణయ్య, ఉస్మానియా నేత్ర విభాగం పూర్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిస్వార్థంగా సేవలందించిన వారికి గుర్తింపు

ఉద్యోగ విరమణ చేస్తున్న శివరాజ్‌ను సన్మానిస్తున్న సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి

సుల్తాన్‌బజార్, మే 31 : బాధ్యతగా సేవలందించిన వారికి గుర్తింపు ఉంటుందని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం పదవీ విరమణ పొందిన టెక్నికల్ (ప్లంబర్) ఉద్యోగి తుపాకుల శివరాజ్‌ను ఆర్ఎంవో డాక్టర్ సీహెచ్ ప్రభాకర్,ప్రొఫెసర్ డాక్టర్ సునీత, ఏవో సూర్యప్రకాశ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ వేణుగోపాల్, కిరణ్‌తో కలిసి సన్మానించారు. శివరాజ్ ప్లంబర్ అయినప్పటికీ.. దవాఖానలో ఎటువంటి పని అయిన తన ఇష్టపూర్వకంగా చేసేవాడని కొనియాడారు. విధి నిర్వహణలో తను అనారోగ్యం పాలై పెరాలసిస్ వచ్చిన సమయంలో సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి కాపాడిందని, శివరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యులు, పీజీలు, స్టాఫ్ నర్సులు, మినిస్టీరియల్ స్టాఫ్, దవాఖాన సిబ్బంది బాలరాజు, విజయ్, రాజశేఖర్, వినోద పాల్గొన్నారు.

## బాధ్యతలు సక్రమంగా నిర్వహించిన ఉద్యోగులకు..

ఉద్యోగ విరమణ చేసిన సుధాకర్, శైలజను సన్మానిస్తున్న కార్యదర్శి పద్మజ, ఉద్యోగులు

చిక్కడపల్లి, మే 31: పదవీ బాధ్యతలు సక్రమంగా నిర్వహించిన ఉద్యోగులుకు గుర్తింపు ఉంటుందని నగర కేంద్ర గ్రంథాలయం కార్యదర్శి పద్మజ అన్నారు. పదవీ విరమణ చేసిన గ్రేడ్ – 2 లైబ్రేరియన్ సుధాకర్, గ్రేడ్ –3 లైబ్రేరియన్ శైలజను శుక్రవారం చిక్కడపల్లిలోని వట్టికోట ఆళ్వారుస్వామి స్మారక నగర కేంద్ర గ్రంథాలయంలో ఉద్యోగుల ఆధ్వర్యంలో సన్మానించారు. గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చాగంటి అయోధ్య, కార్యదర్శి బొల్లం మహేందర్, పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు కుక్కుల దేవేందర్, బుచ్చయ్య, సత్యనారాయణ, వెంకటేశ్, సుకేశ్ పాల్గొన్నారు.

## రోడ్డుపై డ్రైనేజీ పరుగు..

కాచిగూడ, మే 31 : కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డాలో నెల రోజులుగా రోడ్డుపైనే డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతున్నా జలమండలి అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు తెలిపారు. దీంతో ఆ దారిగుండా వెళ్లే వాహనదారులకు దుర్వాసన వ్యాపించి అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. రోడ్డుపైనే డ్రైనేజీ పార్లుతుండటంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జగ్గుయాదవ్ లైన్‌లో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

కవాడిగూడ, మే 31: భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలీ కాలనీ ప్రధానరోడ్డులో మూడు రోజుల క్రితం మ్యాన్‌హోల్ కృంగిపోవడంతో మురుగునీరు ఇండ్లలోకి చేరింది. డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు ఉమాకాంత్ ముదిరాజ్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు సమస్య వివరించడంతో జలమండలి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం జలమండలి జనరల్ మేనేజర్ రామకృష్ణ, డీజీఎం కార్తిక్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని యంత్రాల సాయంతో మ్యాన్‌హోల్ వద్ద తవ్వి నూతన పైపులైన్ ఏర్పాటు వేశారు.

## నకిలీ పాస్‌పోర్టు కేసులో..

- కస్టడీ పూర్తికాకుండానే సంజిక రిమాండ్
- ముగిసిన ప్రియ కస్టడీ

నాంపల్లి కోర్టులు, మే 31 (నమస్తే తెలంగాణ) : నకిలీ పాస్‌పోర్టు కేసులో ఇద్దరు మహిళలు సంజిక (ఎ 26), ప్రియ ధర్మలింగం(ఎ 27)ను 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట అధికారులు హాజరుపర్చారు. ఇటీవల 2 రోజుల సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇంకోరోజు మిగిలి ఉండగా సంజికను తొలిరోజే కోర్టు ఎదుట హాజరుపర్చారు. ఆమె నుంచి సమాచారాన్ని ఒక్కరోజులోనే సమకూర్చుకున్నట్లు అధికారులు కోర్టుకు వివరించారు. అదేవిధంగా మరో నిందితురాలు ప్రియకు జారీ చేసిన 2 రోజుల కస్టడీ పూర్తికావడంతో ఇద్దరిని శుక్రవారం అధికారులు టేక్‌బ్యాక్ (నిందితులను కోర్టు ఎదుట ప్రవేశపెట్టుట) కోసం తీసుకొచ్చారు. 21 పాస్‌పోర్టుల జారీలో కీలకపాత్ర పోషించిన ప్రియను అధికారులు విచారించారు. వీరిద్దరి సమాచారం మేరకు మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని వెల్లడించారు. రిమాండ్‌ను పొడిగిస్తూ విచారణను వచ్చేనెల 3, ప్రియకు 4కు వాయిదా వేస్తూ కోర్టు ఆదేశారు జారీ చేసింది.

## ముంపు సమస్యలు తలెత్తకుండా పనులు వేగిరం చేయండి

సీవరేజీ పనులపై అధికారులతో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్

మెహిదీపట్నం, మే 31 : ప్రజలకు ముంపు సమస్యలు తలెత్తకుండా అధికారులు సీవరేజీ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం నానల్‌నగర్, టోలి చౌకి, లంగర్‌హౌస్ డివిజన్లలో రూ. 297 కోట్ల నిధులతో జరుగుతున్న సీవరేజీ లైన్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్, జీహెచ్‌ఎంసీ, జలమండలి ప్రాజెక్ట్ అధికారులతో కలిసి పరిశీలించారు. పిల్లర్ నం. 66 సమీపంలో టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాకతీయనగర్, ఖాదర్‌బాగ్ ప్రాంతాల్లో సీవరేజీ, డ్రైనేజీ లైన్ల నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## విద్యార్థి అదృశ్యం

రమ్య

కాచిగూడ, మే 31: ఓ డిగ్రీ విద్యార్థి అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చెప్పల్‌బజార్‌కు చెందిన ప్రతాప్ కూతురు జె.రమ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. ప్రేమ విషయంలో తల్లి మందలించినందుకు ఇంట్లోంచి వెళ్లిపోయింది. తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఇరుగు, పొరుగు, బంధువులు, స్నేహితుల ఇండ్లలో వెతికారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి నిర్మలమ్మ శుక్రవారం కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఇంట్లోంచి రమ్య వెళ్లే సమయంలో నీలిరంగు కుర్త పైజమా ధరించి ఉన్నదని, ఎత్తు 5.4 ఉన్నట్లు , తల్లి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, మే 31 : రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. వట్టేపల్లిలోని ఫరూఖ్‌నగర్‌కు చెందిన షేక్ రషీద్ కుమారుడు షేక్ రయిస్ (53) వంటమనిషిగా పనిచేస్తున్నాడు. గురువారం అర్ధరాత్రి ఫలక్‌నుమా – శివరాంపల్లి రైల్వే స్టేషన్ల మధ్య పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని రైలు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

## వార్షికోత్సవం..

పి.డి.ఎస్. డ్యాన్స్ స్టూడియో రెండో వార్షికోత్సవం తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం యువత కేరింతల నడుమ జరిగాయి. కొరియోగ్రాఫర్ కె. పరమేశ్ ఆధ్వర్యంలో వేసవిలో 40రోజుల పాటు పలు నృత్యాంశాలలో శిక్షణ పొందిన యువతీయువకులు వేదికపై ప్రదర్శన ఇచ్చారు. టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, కళపత్రిక చీఫ్ ఎడిటర్ డాక్టర్ మహ్మద్ రఫీ విద్యార్థులను అభినందించారు. – తెలుగు యూనివర్సిటీ

## నెలనెలా సాహిత్య పరిమళాలు..

పలుఅంశాలను నేర్చుకున్న చిన్నారులను అభినందించిన వక్తలు

తెలుగు యూనివర్సిటీ, మే 31 : కమలాకర సంగీత నృత్య కళాక్షేత్రం లైనెస్ క్లబ్ ఆఫ్ సంస్కృతి ఆధ్వర్యంలో నెలనెలా సాహిత్య పరిమళాలు శీర్షికన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బాలల వేసవి సమ్మేళనం ద్వారా చిన్నారులకు సంగీతం, నృత్య కళలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమ ముగింపు వేడుకలు శుక్రవారం సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో జరిగాయి. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి, ధర్మ ప్రచారకులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆధ్యాత్మిక రచయిత్రి డాక్టర్ కె.వి. కృష్ణకుమారి చిన్నారుల కళాత్మక ప్రదర్శనలు వీక్షించారు. ప్రశంసా పత్రాలు అందజేసి వారిని అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు లలితాపర మేశ్వరి, భారతీ కమలాకర్ పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతన సమస్య పరిష్కరించాలి

అదనపు కమిషన్ గంగాధర్‌కు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ అధ్యక్షుడు నారాయణ

చిక్కడపల్లి, మే 31 : వాటర్ వర్క్స్ రెవెన్యూ విభాగంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీవో 60 కేటగిరి – 2 ద్వారా వేతనాలు ఇప్పించాలని కార్మిఖ శాఖ అదనపు కమిషనర్ ఈ.గంగాధర్ ఉద్యోగులు వినతిప్రతం అందజేశారు. హెచ్ ఎండబ్ల్యూస్, ఎస్‌బీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు నారాయణ సమస్యలను అదనపు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్, మీటర్ రీడర్స్ నాయకులు బాలకృష్ణారెడ్డి, రాములు, వెంకటేశ్, శ్రీకాంత్, నరేశ్, శేఖర్, శ్రీరామ్, సురేశ్, నర్సింహ, రవి, నర్సింహయాదవ్, శ్రీనివాస్ చారి, శ్రీనివాస్, విశ్వ, పవన్ పాల్గొన్నారు.

## ప్రత్యేక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్యకు సన్మానం

ఆసిఫ్ నగర్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన వి.కిష్టయ్య పదవీ విరమణ పొందారు. ఈ మేరకు శుక్రవారం ఆయనను కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతి, రెవెన్యూ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో కిష్టయ్య నీతి, నిజాయితీతో మెలిగారని తెలిపారు. – అబిడ్స్, మే 31

## గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న నిందితులు

మెహిదీపట్నం, మే 31 : గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు, హైదరాబాద్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్న ఘటన శుక్రవారం వెలుగు చూసింది. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రావణి తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్ రెడ్డి ఆదేశాలతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. గురువారం రాత్రి 11:30 గంటల సమయంలో లంగర్‌హౌస్ రింగ్‌రోడ్ పిల్లర్ నం. 55 సమీపంలో ఇద్దరు గంజాయి తరలిస్తుండగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఎస్సై శ్రీనివాస్ నేతృత్వంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు, గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. రాహుల్ సింగ్, ఆనంద్ సింగ్‌గా వారిని గుర్తించిన పోలీసులు వారి వద్ద నుంచి లక్షా 70 వేల రూపాయల విలువ చేసే 1 కిలో 100 గ్రాముల ఎండు గంజాయి, ఎండీఎంఎను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే విజయ్‌నగర్ కాలనీ డివిజన్‌లో పర్యటించారు. ప్రజలు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలు విన్నవించారు. తాగునీరు, కరెంట్ కష్టాలు పెరిగి పోయాయని, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఫిర్యాదు చేయగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. – మెహిదీపట్నం

## నేడు హనుమాన్ జయంతి

చిక్కడపల్లి, మే 31 : హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయంలో శనివారం పూజలు నిర్వహిస్తున్నామని ఈవో తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి సిందూర అభిషేకం, ఆకుపూజ, వడమాల పూజలు నిర్వహించనున్నామని తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, మే 31: ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

**ఉదయం 10: 30 నుంచి12 గంటల వరకు..**

శివం ఫీడర్ పరిధిలోని టి.ఆర్.టి. క్వార్టర్స్, శివం టెంపుల్, ప్రశాంత్‌నగర్, నర్సింహ బస్తీ, తరుణి సూపర్ మార్కెట్, విద్యానగర్ రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో కరెంటు సరఫరా ఉండదు.

**మధ్యాహ్నం 11:30 నుంచి 1 గంట వరకు..**

డీడీ కాలనీ ఫీడర్ పరిధిలోని డీడీ కాలనీ ఏ అండ్ బీ లైన్, రామచంద్రయ్య డిగ్రీ కాలేజ్, గ్లాస్కో, హిల్‌టన్ కేఫ్ పరిస